క్లుప్తంగా

మహాలక్ష్మీ దేవిగా రేణుకా ఎల్లమ్మ అమ్మవారు



దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ అమ్మవారు

కనగల్ : భక్తుల పాలిట కొంగుబంగారం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారు శుక్రవారం మహాలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. శ్రీ లక్ష్మీ సహస్ర నామాలతో భక్తులు అమ్మవారికి కుంకుమ పూజలు జరిపించారు. అమ్మవారికి వడిబియ్యం, చీరలు సమర్పించారు. వాహన పూజలు చేసుకుని, మొక్కుబడులు చెల్లించుకున్నారు. దర్శనం చేసుకున్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

ఈద్గా వద్ద ఏర్పాట్ల పరిశీలన

నల్లగొండ : రంజాన్ పండుగ సందర్భంగా మునుగోడు రోడ్డులోని ఈద్గా వద్ద ఏర్పాట్లను శుక్రవారం డీఎస్పీ శివరాంరెడ్డి, ఈద్గా కమిటీ సభ్యులు పరిశీలించారు. కార్యక్రమంలో ఈద్గా కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్, వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఈద్గా సెక్రటరీ ఫుర్ఖాన్, ట్రెజరర్ వహీద్ పాల్గొన్నారు.

ఖైదీలు న్యాయ సహాయం పొందవచ్చు



ఆహారాన్ని రుచి చూస్తున్న జడ్జి దీప్తి

రామగిరి(నల్లగొండ) : జైల్‌లో శిక్ష పొందుతున్న వారు కూడా న్యాయ సహాయం పొందవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ జడ్జి బి.దీప్తి అన్నారు. శుక్రవారం జిల్లా జైల్‌ను ఆమె సందర్శించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారాన్ని రుచి చూశారు. మహిళా ఖైదీలతో మాట్లాడి జైల్‌లో సౌకర్యాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిమ్మల భీమార్జున్‌రెడ్డి, డిప్యూటీ జైలర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు లేఖ

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి డిపో నుంచి మునుగోడు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు చిన్న నారాయణపురం, స్వయం భూ శంభులింగేశ్వర స్వామి ఆలయం, కొండపాకగూడెం, చౌడంపల్లి గ్రామాల మీదుగా నడిపించాలని కోరుతూ శుక్రవారం ఆయా గ్రామాల ప్రజలు నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ టీహెచ్‌ఎం చారికి లేఖ రాశారు. బస్సులు లేకపోవడంతో ఆయా గ్రామాల నుంచి పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని లేఖలో వివరించారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని పేర్కొన్నారు. డీఎంకు లేఖ రాసిన వారిలో ఆయా గ్రామాల ప్రజలు దామెర ఉదయ్‌కుమార్, శిగ విష్ణు, పులిజాల నర్సింగ్, శివరాజ్, మామిడి సుధాకర్, సైదులు, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, సందీప్‌రెడ్డి తదితరులున్నారు.

రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామచంద్రం గౌడ్



మునుగోడు: రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మునుగోడు మండలం కచలాపురం గ్రామానికి చెందిన గుర్జ రామచంద్రంగౌడ్ ఎన్నికయ్యారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో జరిగిన రైతు సంఘం రాష్ట్ర సభల్లో నూతన కమిటీని ఎన్నుకోగా రామచంద్రం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మర్రిగూడ : మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రత్యేక అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని రాంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నీరుడు అంజయ్య, ఉపాధ్యాయులు లెంకలపల్లి వెంకటేశ్వర్లు, రత్నకుమారి, చిన్న కృష్ణయ్య, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ఏఈ సస్పెన్షన్

శాలిగౌరారం: మిషన్ భగీరథథ (ఇంట్రా) శాలిగౌరారం మండల ఏఈ గంజి రాంబాబును సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. మిషన్ భగీరథ పథకం కింద గ్రామపంచాయతీల్లో చేపట్టిన పనులను సంవత్సరం కాలంకుపైగా ఎంబీ రికార్డులు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేయడంతోపాటు విధి నిర్వహణలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టూటౌన్ : వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపాలిటీలోని తాగునీటి సరఫరా, అమృత్ స్కీం, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులపై కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పట్టణ ప్రజలంతా ఆస్తి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. పట్టణ పరిశుభ్రత కోసం ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసేందుకు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 50 వేల ఇళ్లకు బుట్టలు కొనుగోలు చేసి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే నూడాకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని తెలిపారు. బ్రహ్మం గారి గుట్ట, లతీఫ్‌సాహెబ్ గుట్టపైకి రూ.144 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మిస్తామన్నారు. గంధంవారిగూడెం సమీపంలో ఎస్టీపీకి ప్రభుత్వ స్థలం ఇవ్వాలని కలెక్టర్‌కు సూచించారు. వేసవిలో విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్, ప్రజారోగ్యశాఖ ఎస్‌ఈ కందుకూరి వెంకటేశ్వర్లు, ఈఈ సత్యనారాయణ, ట్రాన్స్‌కో ఎస్‌ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

ఆరు గ్యారంటీల అమలులో విఫలం

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి



మునుగోడు: చొల్లేడు గ్రామంలో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్న మనోహర్‌రెడ్డి

మునుగోడు: కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం మునుగోడు మండలంలోని చొల్లేడు గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అనేక మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. నేడు వాటిని అమలుచేయకుండా ప్రజలను మభ్యపెడుతోందన్నారు. రాష్ట్రంలో నేటికీ 50 శాతం రైతులకు రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. రైతు భరోసా కూడా కొంత మంది రైతులకు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేవిధంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, భవనం మధుసూదన్‌రెడ్డి, పగిళ్ల భిక్షం, బండారి యాదయ్య, కట్కూరి నరేందర్, మేక మాధవరెడ్డి, పందుల యాదయ్య, రమేష్ పాల్గొన్నారు.

బీజేపీ దరఖాస్తుల స్వీకరణ

చండూరు : బీజేపీ తలపెట్టిన దరఖాస్తుల సేకరణ 3వ రోజు చండూరు మండలంలోని ఇడికూడ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్దన్‌రెడ్డి, నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, జెట్టి యాదయ్య, నలపరాజు యాదయ్య, శేఖర్, వెంకన్న, నర్సింహ, యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ విమర్శించారు. నాంపల్లి మండలంలోని గట్లమల్లేపల్లిలో శుక్రవారం ప్రజల నుంచి ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దాచపల్లి నర్సింహ, నాంపల్లి శంకర్, మారెపాకుల అంజి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

గాదరి అనూషకు సన్మానం

కనగల్ : కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలోని కురంపల్లి గ్రామానికి చెందిన గాదరి అనూష కరెన్సీ నోటుపై అంబేడ్కర్ ఫొటో వేసి ప్రతిభ కనబరిచింది. దీంతో ఆమెను కవి, గాయకుడు ఏపూరి సోమన్న, సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగళ్ల సంజీవ సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

అగ్నివీర్ ఉద్యోగాలకు ఎన్జీ కళాశాల విద్యార్థుల ఎంపిక



గంట వేణు   వై.లోకేష్   శివమణి

రామగిరి(నల్లగొండ): అగ్నివీర్ ఆర్మీ ఉద్యోగ నియామకాల్లో ఎన్జీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ కేడెట్లు ప్రతిభ చాటారు. కళాశాలకు చెందిన గంట వేణు, వై.లోకేష్, శివమణి, బి.హరీష్, ఎస్‌కె.జమీల్‌లు ఎన్జీ కళాశాలలో ఎన్‌సీసీ శిక్షణ పొందారు. దేశానికి సేవ చేయాలనే ఉద్దేశంతో అగ్నివీర్ ఆర్మీ పరీక్షకు హాజరయ్యారు. పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాలకు చెందిన ఎన్‌సీసీ కేడెట్లు ఆర్మీ ఉద్యోగాలు సాధించడంపై ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్, ఎన్‌సీసీ ఆఫీసర్ సీహెచ్.సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.

ఆరు మాసాల్లో హామీల అమలుకు కృషి

నల్లగొండ : ఆరు మాసాల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన శ్రీపాల్‌రెడ్డి అన్నారు. శ్రీపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ గెలుపొందిన సందర్భంగా శుక్రవారం నల్లగొండలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పీఆర్‌టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను ఏ పార్టీలో చేరనని తెలిపారు. అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీపాల్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్, దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి జాన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు సుంకరి భిక్షం గౌడ్, అద్దంకి సునీల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

నేడు జై సంవిధాన్ కార్యక్రమం

నల్లగొండ : పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు, కేతావత్ శంకర్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాజరుకావాలని కోరారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

నల్లగొండ టౌన్ : పట్టణంలో నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవన్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి నిమిత్తం వచ్చినవారు అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నారని, పనులు దొరకక.. ఇంటి అద్దెలు చెల్లించలేక వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికీ ప్రభుత్వం 80 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, విశ్వనాథుల లెనిన్, కేఎస్‌రెడ్డి, వీరయ్య, కోటేష్, సుజాత, చింత ధనలక్ష్మి, లక్ష్మి, కౌశల్య, సైదమ్మ, అండాలు, పద్మ, హైమావతి, మాధవి, విజయకుమారి పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

నల్లగొండ : రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అనేక రకాల సమస్యలు పరిష్కారంకాక ఆవేదనలో ఉన్నారని, నాలుగు పాత డీఏలు, పీఆర్‌సీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, బడుగు అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, వడ్డ రాజు, ఎడ్ల సైదులు, జి.అరుణ, సిహెచ్.రామలింగయ్య, గేర నరసింహ, ఎం.శ్రీనివాసరెడ్డి, ఆర్.రమాదేవి, నలపరాజు వెంకన్న, పగిళ్ల సైదులు, కొమ్మరాజు సైదులు, వేదశ్రీ, మురళయ్య తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



నకిరేకల్ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



తిప్పర్తి : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు, నాయకులు

నకిరేకల్ : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి ముస్లింలకు ఎమ్మెల్యే వీరేశం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణంలోని ముస్లింలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తిప్పర్తి : రంజాన్ మాసం ఉపవాస దీక్షలో భాగంగా తిప్పర్తి మండల కేంద్రంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి తిప్పర్తి మండల కేంద్రంలోని ముస్లిం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బిర్యానీ ప్యాకెట్‌లను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, నాయకులు జాగటి మోష, రమేష్, నలపరాజు శ్రీనివాస్, రబ్బాని, బాబర్ పాల్గొన్నారు.

కాశివారిగూడెంలో..

పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును మండలంలోని కాశివారిగూడం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్ ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, తహసీల్దార్ పరుశురాములు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఐ సాయిప్రశాంత్, నాయకులు బద్దం సుధీర్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, బత్తిని మట్టయ్య, ముస్లింలు ఎస్‌కే అబ్దుల్‌రహీం, ఎస్‌కే అలీ, లతీఫ్, బషీర్, రంజాన్, హుస్సేన్ పాల్గొన్నారు.

గట్టుప్పల్ : రంజాన్ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గట్టుప్పల్ మండల కేంద్రంలో ఇఫ్తార్ విందును అధికారులు శుక్రవారం రాత్రి ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో తహసీల్దారు రాములు, ఎంపీడీఓ మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, ఉపాధ్యక్షుడు రావుల రమేష్, కార్యదర్శి షఫి, ముస్లింలు పాల్గొన్నారు.



గట్టుప్పల్ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న అధికారులు, ముస్లింలు

పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి



ధర్నాలో మాట్లాడుతున్న జూలకంటి

నల్లగొండ టౌన్ : పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరల చట్టం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలు పెంచాలని కోరారు. రైతులు పండించే అన్ని రకాల వడ్లను మద్దతు ధరకు కొనుగోలు చేసి బోనస్ కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుభరోసా నిధులను రైతులందరికీ ఇవ్వాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం సొరంగంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.2 కోట్లు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పటి వరకు ఇస్తారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పాలడుగు నాగార్జున, నారి అయిలయ్య, బండ శ్రీశైలం, సయ్యద్‌హాషం, పాలడుగు ప్రభావతి, లక్ష్మీనారాయణ, వి.వెంకటేశ్వర్లు, గంజి మురళీధర్, పి.నర్సిరెడ్డి, మల్లం మహేష్, దండెంపల్లి సత్తయ్య, రవి, శశిధర్‌రెడ్డి, వినోద్, శ్రీను, సరోజ, అనురాధ, శంకర్, చంద్రమౌళి, ఆనంద్ నగేష్, వెంకులు, వెంకన్న, సైదులు, బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల: వట్టిమర్తిలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి, నేరడ గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణనాయక్, ఎంపీడీఓ జయలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, వనమా వెంకటేశ్వర్లు, సాగర్ల నరేష్, మేడి శ్రీను పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అర్చకుల ఉగాది శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మండల అర్చక సంఘం నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అర్చక సంఘం మండల కన్వీనర్ గుండెపూడి జానకిరామశర్మ, సహాయ అర్చకులు ఉత్తరపల్లి నర్సింహాచార్యులు, వట్టిమర్తి శ్రీవేణుగోపాలస్వామి ఆలయ అర్చకులు భీష్మాచారి, లక్ష్మయ్య విక్రమ్ శర్మ, తిరునగరు రామమూర్తి, పిలివేరు చక్రయ్య, రవి భరత్‌శర్మ, రఘునందన్, శేషతల్ప సాయిలు తదితరులున్నారు.

రైతుల ఆత్మహత్యలు మంత్రికి పట్టవా?

- బీజేపీ నేతలు ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు

నల్లగొండ టూటౌన్ : పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసుకుంటుంటే జిల్లా మంత్రికి ఏం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు అన్నారు. రైతుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ నిర్వహించిన రైతు సత్యాగ్రహంలో వారు మాట్లాడారు. జిల్లాలో వందల ఎకరాల పంటలు ఎండిపోయినా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. మంత్రులకు విందు భోజనాలు తప్ప రైతుల గోసపై ఆలోచన చేయడం లేదని విమర్శించారు. ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, సీనియర్ నేత గోలి మధుసూదన్‌రెడ్డి, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల అధ్యక్షులు చల్లా శ్రీలతరెడ్డి, అశోక్‌గౌడ్, పల్లెబోయిన శ్యాంసుందర్, పిల్లి రామరాజు యాదవ్, గడ్డం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి

శాలిగౌరారం: కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును శుక్రవారం ఆయన సందర్శించి రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించి వెంటనే ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆయనవెంట తహసీల్దార్ యాదగిరి, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చీనానాయక్, పీఏసీఎస్ సీఈఓ ఆంజనేయులు, మార్కెట్ సిబ్బంది ఉన్నారు.

మహిళకు ఆశ్రయం కల్పించిన అధికారులు



మహిళను తీసుకెళ్లేందుకు వచ్చిన కుటుంబ సభ్యులు

నల్లగొండ : మానసిక స్థితి సక్రమంగా లేని ఓ మహిళకు ఈ నెల 22న చందనపల్లిలోని సేవా చారిటబల్ ట్రస్ట్‌లో అధికారులు ఆశ్రయం కల్పించారు. నల్లగొండ రైల్వేస్టేషన్‌లో ఒంటరిగా ఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన మహిళను సేవా భారతి వలంటీర్ శ్రీకాంత్ గుర్తించి వయోవృద్ధుల శాఖ వారికి అప్పగించారు. ఆ శాఖ అధికారి కృష్ణవేణి ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ నాగిరెడ్డి చందనపల్లిలోని వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పించి ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు రావడంతో శుక్రవారం వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో వారికి అప్పగించారు.

సంక్షిప్త సమాచారం

టెన్త్ పరీక్షకు 39 మంది గైర్హాజర్

నల్లగొండ : పదో తరగతి పరీక్షకు 39 మంది గైర్హాజరయ్యారు. శుక్రవారం జరిగి సైయిన్స్ పేపర్-1 (భౌతిక శాస్త్రం) పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 11,666 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 11,627 హాజరయ్యారు. 39 మంది గైర్హాజరైనట్లు డీఈఓ భిక్షపతి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి, సతీష్‌నగర్, అన్సారీ కాలనీ, డాక్టర్స్ కాలనీల్లో 11 కేవీ విద్యుత్ మరమ్మతు పనులు చేస్తున్నందున శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మునుగోడు : మండలంలోని చల్మెడ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు కొంక శంకర్, ఉప్పరబోయిన నర్సింహ, బాతరాజు సత్తయ్య, రమేష్, పరమేష్, లాలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

కనగల్ : మండలంలోని 35 మందికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం మండల కేంద్రంలో అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌గా జానకిరామశర్మ

నార్కట్‌పల్లి : దూప దీప నైవేద్య అర్చక సంఘం నార్కట్‌పల్లి మండల కన్వీనర్‌గా గుండేపూడి జానకిరామశర్మ ఎన్నికయ్యారు. దీంతో శుక్రవారం పలువురు అర్చకులు జానకిరామశర్మకు అభినందనలు తెలియజేశారు.

శివలీలకు లయన్ అవార్డు

కనగల్ : మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకురాలు కంబాల శివలీలకు శ్రీ విఘ్నేశ్వర సొసైటీ వారు శనివారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ నాంపల్లిలో లయన్ అవార్డు అందజేయనున్నారు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి శ్రీ విఘ్నేశ్వర సొసైటీ వారు అవార్డుకు ఎంపిక చేశారని శివలీల తెలిపారు.

ఎంపీఓ దంపతులకు సన్మానం

శాలిగౌరారం: ఎంపీఓ అల్లూరి పద్మ పదవీ విరమణ సందర్భంగా మండలంలోని తిరుమలరాయుని గూడెం రైతువేదికలో శుక్రవారం సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ ముఖ్య అతిథిగా హాజరై ఎంపీఓ పద్మ-సత్యనారాయణ దంపతులను సన్మానించారు.

ఆలయ చైర్మన్‌గా ఓరుగంటి పరమేష్

నల్లగొండ : పట్టణంలోని వాసవీమాత, ఉమామహేశ్వర స్వామి సహిత రామకోటి స్తూప ఆలయ చైర్మన్‌గా ఓరుగంటి పరమేష్ నియమితులయ్యారు. ఈ నెల 30న రామకోటి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని నూతన చైర్మన్ ఓరుగంటి పరమేష్ తెలిపారు.

పశువుల సంత వేలం

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని పశువుల సంత వేలాన్ని శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో అధికారులు నిర్వహించారు. నార్కట్‌పల్లికి చెందిన దూదిమెట్ల శ్రీనివాసులు రూ.51 లక్షలకు పశువుల సంతను వేలం పాట పాడి కైవసం చేసుకున్నారు. అదేవిధంగా తై బజారును వడ్డేపల్లి నాగరాజు రూ.2 లక్షల 17 వేల దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో ఎంపీడీఓ సుధాకర్, కార్యదర్శి సుబరుద్దీన్ తదితరులున్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్ ప్రారంభం

రామగిరి(నల్లగొండ): మహాత్మాగాంధీ యూనివర్సిటీలోని సైన్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ 4వ యూనిట్ ఆధ్వర్యంలో అన్నెపర్తి గ్రామంలో వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. మొదటిరోజు శుక్రవారం విద్యార్థులు గ్రామంలోని పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టక్ కె ప్రేమ్ సాగర్, ప్రోగ్రాం అధికారి బి.వీరస్వామి వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై నిరసన ప్రదర్శన

శాలిగౌరారం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పదంగా మృతి చెందడంతో శాలిగౌరారం మండల కేంద్రంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు బోడ ఇజ్రాయిల్, ప్రతినిధులు గాజుల రమేశ్, కట్టగూరి లాజర్, అంబేద్కర్, ఆశీర్వాదం, సీమోను, డేవిడ్, ఏసుపాదం పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 12వ తేదీన నిర్వహించే తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏడో మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో మహాసభ పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

4న దుకాణాల సముదాయానికి వేలం

తిప్పర్తి : స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో గల 8 దుకాణాల సముదాయానికి ఏప్రిల్ 4న వేలం నిర్వహించనున్నట్లు తిప్పర్తి ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. తిప్పర్తి గ్రామ పంచాయతీలో రూ.21 వేలు డీడీ కట్టి వేలం పాటలో పాల్గొనాలన్నారు. స్థానికులకు వేలంలో పాల్గొనే అవకాశం ఉందన్నారు.